క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రుద్రూర్: అంబం(ఆర్), తగిలేపల్లి, రుద్రూర్ గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ వెంకటేశం ప్రారంభించారు. ఏగ్రేడు ధాన్యానికి రూ. 2203, బీగ్రేడు ధాన్యానికి రూ. 2183 మద్దతు ధర చెల్లిస్తారని ఆయన తెలిపారు. విండో చైర్మన్ సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ తొంట శంకర్, సంఘ కార్యదర్శి లక్ష్మణ్, బాల్‌రాజ్, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి



బోధన్: తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఎస్పీ జిల్లా ఇనచార్జి గైని గంగాధర్ అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్న విషయంపై సుప్రీం కోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు పాండు, అరుణ జ్యోతి, శంకర్, సుభాష్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి



నవీపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం తహసీల్దార్ ధన్వాల్‌కు వినతి పత్రం సమర్పించారు. నాయకులు దేవేందర్ సింగ్, రామ్‌సింగ్, కిషన్, గంగాధర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లో నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సన్నాహక మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాల సోదరులు, సోదరిమణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకారపు రమేష్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ఈ సన్నాహక మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు లక్ష్మిగారి భూమయ్య, అబ్బయ్య, బూరె శంకర్, బండారి పోషెట్టి, సాయిలు, వినోద్, నగేష్, మహేష్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

అభినందన సభకు తరలిరండి



భీమ్‌గల్: భీమ్‌గల్‌లో ఈ నెల 30న ఐబిహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ చైర్మన్ డా. మధు శేఖర్ కు నిర్వహించే అభినందన సభకు నియోజకవర్గంలోని దళితులు, దళిత నాయకులు పాల్గొని, విజయవంతం చేయాలని దళిత ఐక్య సంఘటన భీమ్‌గల్ మండల అధ్యక్షుడు గడాల ప్రసాద్ పిలుపు నిచ్చారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్‌ఎంఐఎస్‌డీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బుద్ధవనం, తెలంగాణ స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, ఉన్నత విద్యా మండలి చైర్మన్ రిక్క లింబాద్రి తదితరులు పాల్గొంటరన్నారు. నాయకులు పర్స నవీన్, భీమ్ రవీందర్, శ్రీనివాస్, యోనా, బద్దం సంపత్ ఉన్నారు.

'మేరీ మాటీ- మేరా దేశ్' ర్యాలీ

బోధన్‌రూరల్(బోధన్): పట్టణంలో గురువారం మండల పరిషత్ అధికారులు, సిబ్బంది 'మేరీ మాటీ- మేరా దేశ్' కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో మధుకర్, ఈసీ అల్తాఫ్, జీపీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.







ఎడపల్లిలో బతుకమ్మలను పేర్చుతున్న ఎమ్మెల్సీ కవిత, బోధన్ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా, మహిళలు.. బతుకమ్మ ఆడుతున్న కవిత, మహిళలు

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



ఆలూర్‌లో..



బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకువెళ్తున్న కవిత, మహిళలు

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలో దసరా తర్వాత నిర్వహించే సద్దుల బతుకమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కవిత గ్రామానికి విచ్చేసి, పలువురు బీఆర్‌ఎస్ నాయకుల ఇళ్లల్లో స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మలను పేర్చారు. అనంతరం ప్రధాన వీధుల్లో బతుకమ్మలను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ అలరించారు. బతుకమ్మల ఊరేగింపులో పాల్గొని, బతుకమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు రామా మఠంలో కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే షకీల్ ఆయన సతీమణి ఆయేషా ఫాతిమా, సర్పంచ్ ఆకుల మాధవి, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్మన్ మాణిక్ రజితయాదవ్, ఎంపీపీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, సర్పంచులు దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, పొల్డ భాస్కర్ రెడ్డి, బట్టు హన్మాండ్లు, గంగా ప్రసాద్, మాజీ సర్పంచ్ లతాశ్రీ,, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. ప్రధాన వీధుల్లో బతుకమ్మను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో చెరువుల్లో నిమజ్జనం చేశారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట



నందిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): ముస్లిం మైనారిటీ సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో గురువారం నందిపేట, డొంకేశ్వర్ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, నాయకులు సయ్యద్ హుస్సేన్, మాచర్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి..

మాక్లూర్: తనను మరోసారి గెలిపిస్తే మంత్రి పదవి వస్తుందని, దీంతో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముల్లంగి(బి), బొంకన్‌పల్లి, గుత్ప, గుత్పతండాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచటం ఖాయమని అన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బదుగు సత్యం, సర్పంచ్ పావణి శ్యామ్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, మెట్‌పల్లి సర్పంచ్ చిన్‌రెడ్డి, అంజునాయక్ ఉన్నారు.

రౌడీ రాజకీయాలను దూరం చేసుకుందాం



ప్రజలకు అభివాదం చేస్తున్న పైడి రాకేష్‌రెడ్డి

మాక్లూర్: ఓట్లతో రౌడీ రాజకీయాలను దూరం చేసుకునే మంచి అవకాశం లభించిందని బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అడవి మామిడిపల్లి, చిక్లి, గుంజ్లి గ్రామాలలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మోసపూరిత మాటలు నమ్మి రెండు సార్లు గెలిపిస్తే సదరు నేత నియోజక వర్గంలో సుపారి హత్యలు, రౌడీ రాజకీయాలు, ప్రశ్నించిన వారిని బెదిరించటం తప్పా ఒరగబెట్టిందేమిలేదన్నారు. ఒక్కసారి బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే ఆర్మూర్ నియోజకవర్గంలో అభివృద్ధికి పాటుపడుతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. నాయకులు సురేష్‌నాయక్, గంగోనే సంతోష్, పాలెం రాజు, చిన్నాపూర్ వినోద్‌లు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ మేనిఫెస్టోకు అనూహ్య స్పందన'



చిక్కడపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న సురేందర్‌రెడ్డి

రుద్రూర్: బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోకు అనూహ్య స్పందన వస్తోందని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిక్కడపల్లి, సులేమాన్ నగర్, రాణంపల్లి, రుద్రూర్, అక్బర్‌నగర్ గ్రామాల్లో పార్టీ నాయకులు చేస్తున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు క్షేత్ర స్థాయిలో సంతృప్తికరంగా ఉందన్నారు. ఈనెల 30న బాన్సువాడలో తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, బీఆర్‌ఎస్ నాయకులు పత్తి లక్ష్మణ్, సంగయ్య, నాగేందర్ ఉన్నారు.

బీజేపీపై ప్రజలకు బలమైన విశ్వాసం



మినార్‌పల్లి గ్రామస్తులను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మేడపాటి ప్రకాష్ రెడ్డి

బోధన్: తెలంగాణ ప్రజలు బీజేపీపై బలమైన విశ్వాసంతో ఉన్నారని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీఆర్ ఆఫీసులో గురువారం మండలంలోని మినార్‌పల్లి, నవీపేట మండలంలోని అభంగపట్నం గ్రామాలకు చెందిన యువకులు, గ్రామస్తులు బీజేపీలో చేరారు. వారికి ఆయన బీజేపీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. నాయకులు సుధాకర్‌చారి, బాల్‌రాజ్‌లు, హన్మాండ్లు, గంగాధర్‌రావు పట్వారీ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

నూత్‌పల్లిలో నేడు జాతర ప్రారంభం

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లిలో రాజరాజేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నట్లు ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు పేర్కొన్నారు. ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రానుండటంతో ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో దుర్గామాత నిమజ్జనం గురువారం వైభవంగా కొనసాగింది. ఈసందర్భంగా నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని డప్పువాయిద్యాలు, డీజే పాటలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు నృత్యాలు, కోలాటం ఆడారు. అనంతరం దుర్గామాత విగ్రహాన్ని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.



పోతంగల్(రుద్రూర్): పోతంగల్‌లో దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర గురువారం వైభవంగా కొనసాగింది. ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి, అమ్మవారి ప్రతిమను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

విఠలేశ్వర ఆలయంలో ద్వాదశి పూజలు

రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో గురువారం ద్వాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందూర్ సునీతచంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, పూజారి రామశర్మ, నారాయణరావ్ బాబా, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి



రెంజల్‌లో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి



సైఫ్‌ఖాన్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సుదర్శన్ రెడ్డి

బోధన్‌రూరల్(బోధన్): రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నమావంది గ్రామంలో గురువారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. టీపీసీసీ డెలికెట్ గంగాశంకర్, బ్లాక్ అధ్యక్షుడు నరేందర్, తూము శరత్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదు..

రెంజల్(బోధన్): తొమ్మిదేళ్ల పాలనలో దోచుకునుడు దాచుకునుడు తప్పా బీఆర్‌ఎస్ నాయకులు చేసిన అభివృద్ధి ఏమిలేదని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. రెంజల్‌లో గురువారం రాత్రి వివిధ కుల సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే షకీల్ అహ్మద్, ఎమ్మెల్సీ కవితలపై తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే ఇసుక దందా చేస్తు కోట్లు గడించారని ఆరోపించారు. రైస్‌మిల్లులు ఏర్పాటు చేసి రూ. 150 కోట్లు ముంచారన్నారు. ముఖ్యమంత్రి కూతురుగా మహిళలకు ఎలాంటి పథకాలను అందించారో వివరించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తామన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

రెంజల్ గ్రామానికి చెందిన రజకులు, మున్నూరుకాపులు, రెడ్డికా సంఘం సభ్యులు, మైనారిటీ నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మొబిన్‌ఖాన్, నాగభూషణంరెడ్డి, తూము శరత్‌రెడ్డి, సాయరెడ్డి, రాములు, రాజు, సాయిబాబగౌడ్, పోచయ్య, ఇందిరారెడ్డి పాల్గొన్నారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఎంఎస్‌సీ ఫారం సర్పంచ్ కొక్కు విజయకుమార్, నెహ్రునగర్ సర్పంచ్ అమానుల్లా షరీఫ్, ఉప సర్పంచ్ ఫెరోజ్, గ్రామ పంచాయతీ సభ్యులు అన్వార్, జమీల బేగం, ఖలీద్ ఖాన్, అఫ్సరీ బేగం, పలువురు నాయకులు గురువారం మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు పులి శ్రీనివాస్, లింగం, గంగా శంకర్, శరత్‌రెడ్డి, నాగేశ్వరరావు, నరేందర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బోధన్: మాజీ మంత్రి స్వర్గీయ బషీరుద్దీన్‌బాబుఖాన్ అల్లుడు షాద్ అజీమ్‌ఖాన్, మనుమడు మహ్మద్ సైఫ్‌ఖాన్‌లు గురువారం రాత్రి కాంగ్రెస్‌లో చేరారు. ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామం (బషీర్ ఫారం)లో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

దోపిడీ పాలనను అంతం చేద్దాం



వేంపల్లిలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

బాల్కొండ: దేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్‌ఎస్ దోపిడీ పాలనను అంతం చేద్దామని బాల్కొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా చేసిందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భీమ్‌గల్: మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేగవత్ నర్సయ్య ఆధ్వర్యంలో పలువురు, ఎంజీ తండాకు చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. నాయకులు బొదిరె స్వామి, పల్లె శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



చేపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వినయ్ రెడ్డి



హున్సాలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



బోధన్ పట్టణంలో..

బోధన్/బోధన్‌టౌన్(బోధన్)/పెర్కిట్(ఆర్మూర్): బోధన్, ఆర్మూర్ డివిజన్ పరిధిల్లోని పలు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ మండలం చేపూర్, గోవింద్‌పేట్ గ్రామాల్లో ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ.. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. నాయకులు అల్లె రమేష్, మందర్న రవి, చిద్రపు అశోక్, చీల శంకర్, చిన్నారెడ్డి, దయానంద్, పాషా మొయినొద్దీన్, హరికాంత్‌చారీ, నవీన్, దాము, రిజ్వాన్, బదు, వహీద్, ఇమ్రాన్, జేనేద్, శ్రీనివాస్ రెడ్డి, అర్షద్ పాల్గొన్నారు.

28న బీఆర్‌ఎస్ సమావేశం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వేల్పూర్: మండలంలోని లక్కోర వద్దగల ఏఎస్‌జీ ఫంక్షన్ హాలులో ఈనెల 28న బీఆర్‌ఎస్ మండల క్రియాశీలక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు రేగుల్లరాములు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని రామన్నపేట్, మోతె గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో గురువారం ఆయన సమావేశం నిర్వహించి, మాట్లాడారు. 28న జరిగే సమావేశానికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. సొసైటి చైర్మన్లు మోహన్‌రెడ్డి, మోతె రాజేశ్వర్, సర్పంచులు పురుషోత్తం రెడ్డి, చంద్రమోహన్‌గౌడ్, ఎంపీటీసీలు శోభన్‌రెడ్డి, దొల్లరాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు) - 9.40, భగవంత్‌కేసరి(తెలుగు) - 4.10, లియో(తెలుగు) - 10.30
స్క్రీన్-2 –	లియో(తెలుగు) - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-3 –	భగవంత్ కేసరి (తెలుగు) - 11.55, 3.20, 6.45, 10.10
స్క్రీన్-4 –	టైగర్ నాగేశ్వరరావు (తెలుగు)-11.15, 2.50, 6.25, 10.00

సంక్షిప్తం

ఎన్నికల్లో ముఖాముఖి పోటీపడాలి



ఎడపల్లి(బోధన్): ఎన్నికల్లో ముఖాముఖీ పోటీపడాలని, తెర వెనుక రాజకీయాలు చేయవద్దని బోధన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి షకీల్ అన్నారు. ఎడపల్లిలో గురువారం జెడ్పీ వైస్‌చైర్మన్ రజితయాదవ్ ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు బోధన్ ప్రజలు మరోసారి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తంచేశారు.

నియామకం

బోధన్: పట్టణానికి చెందిన ఆచన్‌పల్లి పూర్వ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సాయిలు కాంగ్రెస్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయనకు గురువారం బోధన్‌లో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి నియామకపత్రాన్ని అందించారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సంబురాలు

బాల్కొండ: దేశంలో నంబర్ వన్ బ్యాంకుగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు అవతరించడంతో మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సిబ్బంది కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

బాల్కొండ: మండలంలోని నాగాపూర్ గ్రామంలో మున్నూర్‌కాపు సంఘ సభ్యులు గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు అండగా ఉండి ఓటు వేస్తామని ప్రకటించారు. తీర్మానం పత్రాన్ని ఎంపీటీసీ నారాయణకు అందజేశారు. సర్పంచ్ పెంటు లింభన్న, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిషర్‌మెన్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా బట్టు లక్ష్మణ్

వేల్పూర్: లక్కోర గ్రామానికి చెందిన బట్టు లక్ష్మణ్ రాష్ట్ర బీజేపీ ఫిషర్‌మెన్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఆయనకు బాల్కొండ నియోజకవర్గ బీజేపీ నాయకుడు రుయ్యాడి రాజేశ్వర్ గురువారం నియామకపత్రం అందజేశారు. నాయకులు రాగి ప్రభాకర్, పన్నాల రాజేశ్వర్, గంగాధర్, బాస గంగాధర్,అనూప్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఠానాకలాన్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి సతీమణి ప్రమాదవశాత్తు మృతిచెందింది. దీంతో గురువారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు. సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నాయకులు సత్తిగౌడ్, ఆకుల సురేష్, రాజారెడ్డి ఉన్నారు

బీఆర్‌ఎస్‌లో చేరిక



బోధన్: బోధన్‌కు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు అబ్బగోని గంగాధర్‌గౌడ్ గురువారం ఎడపల్లిలో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మలిదశ తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో ఎమ్మెల్సీ కవితతో ఉన్న బంధం మేరకు బీఆర్‌ఎస్‌లో చేరినట్టు ఆయన తెలిపారు.